తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

పేజీలు : 08 | మంగళవారం

02 సెప్టెంబర్ 2025




## అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి ):**సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 71 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఇచ్చిన ప్రతి దరఖాస్తును నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖాధికారులు జాగ్రత్తగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియచేస్తూ దరఖాస్తులు ఇస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు చేసిన వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా వాటిని శాశ్వత పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. . ప్రతి దరఖాస్తుకు సమాధానం ఇవ్వడం, అవసరమైన సమాచారం ప్రజలకు అందించడం, సమస్య పరిష్కారం దిశగా స్పష్టమైన రిపోర్టులు సమర్పించడం ప్రతి అధికారి యొక్క బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వినాయకుడికి కలెక్టర్ పూజలు



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి )** : నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపం వద్ద సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజావాణి కార్యక్రమంనకు దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు, కలెక్టర్ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు వడ్డించి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నాల్గవ తరగతి సంఘం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరేందర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి మహోత్సవం




**మల్దకల్ సెప్టెంబర్1 (జనంసాక్షి)** హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లైన్ క్లబ్ ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా సోమవారం మందడి కృష్ణారెడ్డి అధ్యక్షతన శాతాధిక కవులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ గవర్నర్ 320 – డా,జి మహేంద్ర కూమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంస్థ ఆరోగ్య, విద్యా, సేవ కార్యక్రమాలతో పాటు మొదటి సారిగా మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి పురస్కరించుకొని కవులు రచయితలు సమాజానికి దిక్సూచిగా ఉంటూ సమాజ నిర్మాణానికి నాంది పలికే వారే కవులు రచయితలు అని వారి రచనలు,కవిత్వం ద్వారా సంస్థకు ఎంతో తోడ్పాటును ఇస్తాయని,మా సంస్థ ఆధ్వర్యంలో ఇంకా సాహిత్య కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలియజేస్తూ కవులను సన్మానించారు.మల్దకల్ గ్రామ నివాసి అధ్యాపకులు,కవి సుంకరి బసవరాజప్పను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ లయన్ క్లబ్ అధ్యక్షుడు డా సూర్య నారాయణ,సెక్రటరీ మహేష్ విశిష్టత అతిథి డా శశికాంత్, గౌరవ అతిథిలు జాలురి రఘు, ప్రత్యేక అతిథిలు బండారి సుజాత,యాదయ్య గౌడ్, నాగరాజు,సర్వేజనా సుఖినోభవంతు ఉపాధ్యక్షుడు సూర్య తేజ,కవులు ఎం ఎం విజయ్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని వినాయకుడికి వినతి



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 1(జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని వినాయకునికి ఎబివిపి నాగర్ కర్నూల్ నగర శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మౌని బంగారు బాబు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు చెల్లించవలసిన 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని సకాలంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని కారణంగా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి సర్టిఫికెట్లను పొందే క్రమంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కారణంగా విద్యార్థులు వివిధ సెట్లల్లో ఉత్తీర్ణతులైన సకాలంలో సర్టిఫికెట్లు పొందని కారణంగా కౌన్సిలింగ్ కి దూరమై ఉన్నత విద్యను అభ్యసించలేకపోతున్నారనీ కావున ఈ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించవలసిందిగా బుద్ధిని ప్రసాదించాలని ఆ భగవంతుడు వినాయకునికి విన్నవించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లా కిలో భరత్ కన్వీనర్ రమేష్, కళాశాల అధ్యక్షులు శివ, నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, బాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండారి గంగాధర్ ఉదారవాది

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి



**శివ్వంపేట సెప్టెంబర్ 1 జనంసాక్షి:** బండారి గంగాధర్ సామాజిక సేవలు అభినందనీయమని, ఆయన ఒక ఉదారవాది అనీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రత్నాపూర్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, క్రీడాకారులకు బిజీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం క్రీడాకారులకు టీ షర్ట్స్, స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ దుస్తుల పంపిణి కార్యక్రమానికి సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులకు ప్రోత్సహిస్తే, వారు ఆటలు ఆడి జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో ఆడి గెలిచి ఈ ప్రాంతానికి, అలాగే వారి తల్లిదండ్రులకు మంచి పేరు గుర్తింపు తీసుకువస్తారన్నారు. బండారి గంగాధర్ మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సహిస్తే మంచి ఆటలు ఆడి, భవిష్యత్తులో చిరస్థాయిగా నిలిచి, మీ పాఠశాలకు మీ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, నాయకులు జంగం వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రత్నాపూర్ మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య, బండారి నగేష్, చిక్కుడు బాలేష్, రామ్మోహన్ రెడ్డి, అశోక్, బిజీఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, జనుముల గణేష్, బండారి సాయి కిరణ్, మన్నె శ్రీనివాస్, మహేష్, పిల్లుట్ల గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడు పిల్లి నరేష్, ఉన్నత పాఠశాల హెచ్ఎం బి. వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 1 (జనం సాక్షి):** ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో జడ్చర్ల లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మునవర్ భాష, నాయకులు ఎండి ఖదీర్, సయ్యద్ వాజిద్, జాంగిర్, అన్వర్, ఫయాజ్, మోసిన్, నజీర్, బషీర్, రెహమాన్ లతో పాటు 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ జడ్చర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అన్ని వర్గాల నుంచి వస్తున్న మద్దతు హర్షనీయమని, అదే బాటలో లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కాంగ్రెస్ పార్టీల్లో చేరి మరింత బలాన్ని చేకూర్చారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం




కృష్ణ , సెప్టెంబర్ 1 (జనం సాక్షి): కృష్ణ మండల పరిధిలోని హిందూపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఉపాధ్యాయ అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శాలిని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో బోటనీ బోధించేందుకు బి.ఎడ్ సంబంధిత సబ్జెక్టులో పీజీ అర్హత కలిగి ఉండాలి. అదేవిధంగా పీఈటి అర్హత బిపెడ్ గల జిల్లా స్థానికత కలిగి ఉన్న మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.అభ్యర్థులు కస్తూర్బా గాంధీ పాఠశాల హిందూపూర్ లో దరఖాస్తు లను సెప్టెంబర్ 2 నుండి 3 వరకు అందించాలని సూచిం చారు.

## ప్రశాంతంగా భక్తితో ఉత్సవాలు జరుపుకోవాలి

### గణేష్ ఉత్సవ సమితి



నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి): గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి తో జరుపుకోవాలని పట్టణ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సూచించారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని గణేష్ నగర్ మంటపంలో ప్రతిష్టించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఉత్సవాలను భక్తి శ్రద్ధల తో ఎవరికి ఆటంకం లేకుండా జరుపుకోవాలనికోరారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.పూజ,అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజ లు నిర్వహించి తీర్థ ప్రసాదా లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కార్యదర్శి మిర్చి వెంకటయ్య,ఆర్ ఎస్ ఎస్ సంఘ్ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి,సభ్యులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ అధ్య క్షుడు పి.వినోద్ కుమార్ ,నిర్వాహకులు డి.మల్లేష్, సత్యనారాయణ రెడ్డి,పళ్ల వెంకట్ రాములు,వి ఎచ్ పి,భజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ



టేక్మాల్, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) : టేక్మాల్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో కొత్త రేషన్ కార్డ్లు, కొత్త సభ్యుల చేరిక వారి కార్డ్లు తహసీల్దార్ తులసి రామ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఆర్టిఎ సభ్యులు మల్లారెడ్డి,మండల కాంగ్రెసు అధ్యక్షులు నిమ్మ.రమేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాన్ కిషన్, సుధాకర్,విష్ణు వర్ధనరెడ్డి, రాజుగౌడ్, మాజర్, సంగమేశ్వర్ గౌడ్, ,మహేష్ రెడ్డి, కిషోర్, అనిల్, సాగర్, పాల్గొన్నారు.

## బట్టి కుంటను సందర్శించిన ఆర్డీవో



అల్లాదుర్గం సెప్టెంబర్ 01 (జనంసాక్షి) : మండల కేంద్రమైన అల్లాదుర్గంలో భారి వర్షాలకు తెగిపోయిన బట్టికుంటను సోమవారం ఆర్డీవో రమాదేవి సందర్శిం చారు. వర్షాలకు తెగిపోయిన కుంట కట్టప్రాంతాన్ని పరిశీలించిన ఆర్డీవో మరమత్తులు త్వరగా చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్ ,తహశీల్దార్ మల్లయ్య, ఏ ఓ,రాజేష్ కుమార్ , సంబధిత అధికారులు నాయకులు బాలకిషన్ , బలరాం, బేతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



కౌడిపల్లి సెప్టెంబర్ 01,(జనంసాక్షి) : మెదక్ జిల్లా కౌడిపల్లిలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో నందిని ట్రేడర్స్ యజమాని రాగుల భూమయ్య పటేల్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున సుమారు 650 మంది వరకు పాల్గొన్నారు.

## శాంతియుతంగా మిలాద్ ఉన్ నబి పండుగ జరుపుకోవాలి



తూప్రాన్ సెప్టెంబర్ 1( జనం సాక్షి) : మిలాద్ ఉన్ నబి పండుగను ముస్లింలు ఎలాంటి వివాదాలు తావు లేకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ముస్లిం మతపెద్దలతో చర్చించినట్లు తూప్రాన్ సిఐ రంగకృష్ణ తెలిపారు. ముస్లిం సమాజ పెద్దలతో సమావేశం నిర్వహించి రాబోయే మిలాద్-ఉన్-నబీ వేడుకల గురించి చర్చించామన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం అదే సమయంలో జరుగనున్న కారణంగా, ఇరు వర్గాల ప్రజలు వేడుకలు శాంతియుతంగా సమన్వయంతో జరుపు కోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ఆయన చెప్పారు. ముస్లిం పెద్దలకు సెప్టెంబర్ 14న మిలాద్-ఉన్-నబీ జరుపుకోవాలని వినయపూర్వకంగా తెలియజేశా మన్నారు. వారు కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించి సహకరించడానికి హామీ ఇచ్చారు. రెండు సమాజాల కార్యక్రమాలు సమన్వయంతో, ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సౌహార్ద వాతావరణంలో జరగే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని ముస్లిం పెద్దలకు తెలియజేశామని చెప్పారు .

## ఎంపీ నిధులచే సోలార్ లైట్ అందజేత



చిన్న శంకరంపేట సెప్టెంబర్ 01( జనం సాక్షి) మండలంలోని శాలిపేట గ్రామంలో మెదక్ ఎంపీ నిధులచే ఒశాంక్షన్ చేయబడ్డ సోలార్ హైమాస్ లైట్ జండా శాలిపేట వద్ద అమరచ్చడంజరిగింది ఇట్టి లైట్లు ఇచ్చిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు చిత్ర పటానికి గ్రామ ప్రజల చేత పాలాభిషేకం చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు జిల్లా నాయకులు సురేష్ గౌడ్ మల్లారెడ్డి మూర్తి శంకర్ సీనియర్ నాయకులు మూర్తి పెద్దులు మండల ప్రధాన కార్యదర్శి రొండ్ల నరేందర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు నర్రా ఎల్లం నేరెళ్ల మహేష్ నర్ర గణేష్ కార్యకర్తలు మాల గణేష్ జిన్న మహేష్ మాలె శ్రీశైలం నర్ర సిద్ద రాములు మాలె కిష్టయ్య నర్రా బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారింజ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ పోచ మల్లు

సంగారెడ్డి, న్యాల్కల్ సెప్టెంబర్ 01, (జనం సాక్షి) : జహీరాబాద్ దాదాపు ఒక టీఎంసీ నీటి సామర్థ్యం గల నారింజ ప్రాజెక్టును సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్ ఈ) పోచ మల్లు పరిశీలించారు. సోమవారం నియోజకవర్గంలోని ఇరిగేషన్ అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు. జూలై, ఆగస్టు మాసంలో కురిసిన అతి భారీ వర్షాలతో ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో.. ప్రాజెక్టును పరిశీలించిన ఉన్నతాధికారులు దిగువ ప్రాంతానికి ఒక గేటును 3 ఇంచుల మేర గేటును ఎత్తి దిగువ ప్రాంతం కర్ణాటకలోని, బీదర్ జిల్లా, కారింజ ప్రాజెక్టుకు తరలించారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఇరిగేషన్ అధికారుల బృందంతో వరద ఉధృతి, ఇదిగో ప్రాంతంలోని పంటల నష్టం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షం తగ్గగానే ప్రాజెక్టులోని నీరు దిగువ ప్రాంతానికి వరద నీరు వెళ్లకుండా ప్రాజెక్టు గేట్ల వద్ద జనుము (జింక్)తో కూర్చుని ఉన్నట్లు ఎస్ ఈ పోచ మల్లు స్పష్టం చేశారు. ప్రాజెక్టును పరిశీలించిన వారిలో జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఇరిగేషన్ అధికారులు జానకిరామ్, విజయ్ కుమార్, కార్తికేయ, తదితరులు ఉన్నారు.

## గ్రామాలకు వెళ్లి .. సమస్యలను అడిగి



పాపన్నపేట, సెప్టెంబర్ 1 (జనంసాక్షి) : మండల వ్యాప్తంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం విస్తృతంగా పర్యటించారు. భారీ వర్షాల కారణంగా రాజ్యాతండా కుంట, గాంధారిపల్లి, నార్సింగి గ్రామాలలో రహదారులను,చెరువులను, నీట మునిగిన పంటలను,హస్తం శ్రేణులతో కలిసి ట్రాక్టర్ పై వెళ్తూ..కాలి నడకన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాల రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కిసాన్ సెల్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,పార్టీ మండలాధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,గౌస్,ఆకుల శ్రీనివాస్,నరేందర్ గౌడ్,కుమ్మరి విట్టల్,చోటు ఉన్నారు .

## నష్టపోయిన పంటల పరిశీలించిన సంగమేశ్వర్ పాటిల్



నాగలిగిద్ద సెప్టెంబర్ 01 (జనం సాక్షి) : భారీ వర్షాల కారణంగా పంట నష్ట పోయిన రైతులకు సోమవారం మనూరు మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్, మనూర్ మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రెడ్డి రైతులతో కలిసి నీట మునిగి నష్టపోయిన పంటలను పరిశీలించారు.తోరణాల్ గ్రామంలో వర్షాల వల్ల మంజీరా నది ప్రవాహం పెరిగి 100 ఎకరాల వరకు పంట నీట మునిగి నష్టం వాటిల్లిందన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల చిన్న కుంటలు,చెరువు కట్టలు తెగి చాలాచోట్ల పంట నష్టం,ఆస్తి నష్టం జరిగిందన్నారు.ఎంపీ,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా రైతులకు న్యాయం జరిగేల చూడాలని కోరారు. వారితోపాటు గ్రామ నాయకులు ఖలీద్, హనుమంత్ రెడ్డి,సంజీవ్ కుమార్,రాహుల్ పాటిల్,జగన్నాథ్,రామారావు,ఇమామ్ తదితరులు ఉన్నారు.

## 'పేట' కలెక్టరేట్ ప్రజావాణికి 45 ఫిర్యాదులు



నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యా దులకు ప్రాధాన్యత నిస్తూ త్వరితగతిన పరిష్కరించాల ని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయ క్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మంది రంలో ,జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 దరఖా స్తులు ఫిర్యాదులు అందా యి.జిల్లాలోని వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ట్రైని కలెక్టర్ ప్రణ య్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలుసమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఫీల్డ్ విజిట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యల ను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయా లని సూచించారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు- ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

### మృతుల కుటుంబాలకు ద్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక సాయం



ఉర్కొండ సెప్టెంబర్ 1 , ( జనం సాక్షి) : ఉర్కొండ మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో మల్లెపోగు నరసమ్మ, కావాలి రాములు, గోవిందు నరేశ్వరం, గుడి గాని పల్లి గ్రామంలో దేవర మల్లయ్య, మాదారం గ్రామంలో వానరాశి గుండమ్మ ,జిల్లెల్ల శేఖర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు , డిఎన్ఆర్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న మాదారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి తక్షణ ఆర్థిక సహాయం ప్రతి కుటుంబానికి 5000 వేల రూపాయల చొప్పున కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,డిఎన్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 10 ఫిర్యాదులు

- **జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో 10 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు. ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి కృషి చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపిఎస్ అన్నారు. సోమవారము నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి,బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి, చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో



వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. వచ్చిన పిర్యాదులలో కొడుకు తన తల్లిని చూసుకోక పోవడం లేదని 1, భర్తల వేధింపులకు సంబందించి 2,ప్లాట్ సంబందించి 2,భూ వివాదాలకు సంబందించి 2, గొడవలకు సంబందించి-1, ఇతర అంశాలకు సంబంధించి 2 పిర్యాదులు రావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

## చెరువులను తలపిస్తున్న రోడ్లు..



**భూత్పూర్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** పట్టణంలోని జాతీయ రహదారి అంతర్గత రహదారులు చిన్నపాటి వర్షాలకు వరద నీరు వచ్చి చేరుతుండటంతో చెరువుల్లా మారుతున్నాయి. ఈ సమస్యపై ఎంతోకాలంగా వ్యాపారులు అధికారులకు మొర పెట్టుకుంటున్నా లాభం లేకుండాపోయింది. వరద నీరు చేరినప్పుడు నీరు తోడేసి చేతులు దులుపుకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా చౌరస్తా నుండి మహబూబ్‌నగర్‌కు వెళ్ళే రహదారులపై వరద నీరు చేరుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, చిన్నపిల్లలు రోడ్ల పై నడిచేందుకు భయపడే పరిస్థితులు ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలంటూ అధికారులను కోరుతున్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకుని వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.

# ఒక సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుళ్లతో సమానం

- **ఎస్సై రామకృష్ణ**

**శ్రీరంగాపూర్, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగరాల థర్డ్ సెంటర్లో నూతనంగా సీసీ కెమెరాస్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎస్సై రామకృష్ణ గ్రామంలోని దాతలను అడగగా అస్కనీ బాలస్వామి వెంటనే స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు 25 వేల రూపాయలు అందజేశారు. గ్రామంలో తన సొంత నిధులతో పోచమ్మ గుడి మరియు సాగర యూత్, యాదవ యూత్,సభ్యులకు వినాయక మంటపాలు నిర్మించాలని అడిగిన వెంబడే మంటపాలు నిర్మించడం జరిగినది.విలేజ్ కోసం ఎంతో పాటుపడుతున్న ఆస్కానీ బాలస్వామి గారికి స్థానిక ఎస్సై రామకృష్ణ మాజీ సర్పంచ్ నిర్మలరాధాకృష్ణ ఏఎస్ఐ ఆర్ నరేందర్ రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు వీరందరూ సన్మానించారు ఇలాగే గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న బాలస్వామి గారిని గ్రామస్తులు శాలువతో సన్మానించి అభినందించారు. మన గ్రామం



మన అభివృద్ధి అన్నట్టుగా తన గ్రామం కోసం ఎంతో కృషి చేస్తున్నాడ, ఇలాంటి దాతలు ఇంకా ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధి కొరకు వారి యొక్క సహాయ సహకారాలు అందించాలని ఎస్ఐ రామకృష్ణ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నాగరాల గ్రామ ప్రజలు యువత పెద్దలు మహిళలు అందరూ పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46



ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించగా, అట్టి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం నిర్ణయం



**శ్రీరంగాపూర్, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అసెంబ్లీ రిజర్వేషన్ల కాప్ ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం స్థానిక సంస్థలో రిజర్వేషన్లు అమలు చేసినందుకు బిల్లు ఆమోదించిన నేపథ్యంలో శ్రీరంగాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు బాణసంచా కాల్చి, స్వీట్స్ పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది.మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి, కుల గణన చేసి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనంతరం బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ నమ్మకం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే నమ్మకమని పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీ బిల్లు ఆమోదం సందర్భంగా అది మరోసారి నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్,టౌన్ ఎస్సీ సెల్ శ్రీనివాసులు, బహుజన రమేష్,మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చందు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొంకూర్‌లో ఆటోను కాల్చేసిన దుండగులు

- **కేసు నమోదు చేసిన ఎస్ఐ శేఖర్**

**మానవపాడు, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) :** పైసాచిక ఆనందం కోసం బతుకుతెరువు నీచ్చే ఆటోను కాల్చేశారు. ఉండవెల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన మాల రాజశేఖర్ ఆటోకు గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయిన ఘటన చోటుచేసుకుంది. ఆటో యజమాని రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2018 లో టీఎస్ 33టీ 1396 గల ప్యాసింజర్ ఆటోను కొనుగోలు చేశాడు. ఆదివారం కర్నూలు కి వెళ్లి రోజు మాదిరిగా ఆటో నడిపి ఇంటికి వచ్చి నిలిపి ఉంచాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆటోపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలు వ్యాప్తి చెందడంతో స్థానికులు గమనించి ఆటో యజమానికి చెప్పడంతో నీళ్లతో మంటలను ఆర్పి వేశారు. అప్పటికి ఆటో కాలిపోవడంతో యజమాని రాజశేఖర్ కన్నీటి పర్యంతమయ్యారు. రోజు ఆటో నడిపి కుటుంబాన్ని పోషిస్తూ ఉన్న ఒక జీవనాధారం కోల్పోయినట్లు బాధితుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉండవెల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఇట్టి సంఘటనపై ఫిర్యాదు చేయడం జరిగిందని



ఆయన అన్నారు. ఇంటి పక్కన గల స్థలంలో తన యొక్క ఆటోను నిలపడం జరుగుతుందని రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆటోని అంటించగా చుట్టుపక్కల వాళ్ళు చూసి పిర్యాదుకి తెలియజేయగా ఫిర్యాదు కుటుంబ సభ్యులు మంటలను అప్పటికే ఆటో పైభాగం సీట్లు కాలిపోయినవని ఇచ్చిన ఫిర్యాదుపై ఉండవెల్లి ఎస్సై శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనదని ఆయన అన్నారు.

## శోభాయమానంగా గణపతి ఊరేగింపు నిమజ్జనం



సంగారెడ్డి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) : జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా లో గల కాకతీయ నగర్, ఆదర్శ్ నగర్ కాలనీలలో గణేష్ మండపాల వద్ద మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి నుండి నిత్యం పూజలు అందుకున్న కాకతీయ నగర్ గణనాథుడిని నిమజ్జనం చేశారు. గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా బయలుదేరి సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. దారి పొడవునా మహిళల కోలాటాలు, నృత్యాలు, భజనలు ఆకట్టుకున్నాయి. చివరి రోజు నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం తో పాటు పులిహోర అందజేశారు. శిల్పా వెంచర్ లోని సంజీవిని హనుమాన్ మందిరంలో లంబోదరుడు నిత్యం ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు.

## యూరియా కోసం తిప్పలు



నిజాంపేట్, 1 సెప్టెంబర్ (జనం సాక్షి) : రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. బాచేపల్లి పిఏసిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరారు. సోమవారం యూరియా వచ్చిందని సమాచారంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద క్యూలైన్ లో రైతులు యూరియా కోసం పడి గాపులు కాశారు. పోలీస్ సిబ్బంది తో ఒక రైతుకు రెండు బస్తాల యూరియా సరఫరా చేయడం జరిగింది. యూరియా 224బస్తలు వచ్చాయి ఇవిఏమాత్రం సరిపోదని వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు అవసరమైన యూరియా అందజేయాలని రైతులు కోరారు. చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



చేర్యాల, సెప్టెంబర& 1 (జనంసాక్షి) : మద్దూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యూత్ కార్యకర్త ఇట్టే బోయిన రాజు ముదిరాజు తల్లి బాలవ్వ అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని మద్దూరు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎంఎల్ఏ పల్లా కి తెలియజేయడంతో వెంటనే పల్లా ఇట్టెబోయిన రాజు, వారి కుటుంబం సభ్యులతో ఫొన్ మాట్లాడి ఓదార్చి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని మాట ఇచ్చి తక్షణ సహాయంగా 5000 పంపించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు దామెర మల్లేశం, ప్రధాన కార్యదర్శి బూరుగు నరసింహులు, గ్రామ శాఖ సీనియర్ నాయకులు షరీఫ్, సిద్ధిక్, బోయినీ మనోహర్,రాచకొండ. సాయిలు, నిలా బాలకృష్ణా, కొమురెల్లి. యాదగిరి, బూరుగు.మల్లేశం,నాయిని ప్రభాకర్, జంగిటి శ్రీనివాసు, బొయిని.ఆంజనేయులు, కోడిపల్లి.నరేష్, బొప్పే. నాగయ్య, మండల పార్టీ యూత్ నాయకులు పిడిషెట్టి. గౌరీ, బోయిని. పవన్ , అల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారుడు తప్ప అభివృద్ధిపై ధ్యాసేది..

◆ గద్వాల అభివృద్ధిపై బీజేపీ నిరసన ర్యాలీలో ఎంపీ డీకే.అరుణ



గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) : పదేళ్లలో నేతలు బాగుపడ్డారు, పార్టీలు మారడమే తప్ప నడిగడ్డ అభివృద్ధి కోసం ఈనాడు ఆలోచించలేదని మహబూబ్నగర్ బిజెపి ఎంపీ డీకే అరుణ అన్నారు. గద్వాల జిల్లాలోని ప్రజా సమస్యలపై బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారము భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణ తో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి, గద్వాల జిల్లా ఎన్నికల ఇఛార్జ్ వీరేంద్ర గౌడ్, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, జనరల్ సెక్రటరి స్నిగ్ధా రెడ్డి, పార్టీ జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ 400లకు పైగా బైక్ లతో ర్యాలీ,పెద్ద సంఖ్యలో వందలాదిగా పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు,జై బీజేపీ, దొంగల రాజ్యం దోపిడి రాజ్యం నినాదాలతో మార్మోగిన గద్వాల టౌన్,కలెక్టర్ కార్యాలయం ముందు బైటయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదలు ,జిల్లా బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ బి . ఎం.సంతోష్ కు 20 ప్రధాన ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసిన ఎంపీ డీకే. అరుణ, జిల్లా బీజేపీ ముఖ్య నాయకులు. ఇక్కడున్న ప్రజాప్రతినిధులకు కండువాల మీదున్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదనీ, ఆయన ఎప్పుడు ఎ పార్టీలో ఉంటాదో ఎవరికీ తెలియదనీ,అభివృద్ధి కోసమట కాంగ్రెస్ లో చేరడట, మరీ గతంలో అధికార పార్టీలో ఉండి ఏం చేసాడో చెప్పాలనీ, ఒకసారి బి ఆర్ ఎస్ అంటాడు.ఇంకోసారి కాంగ్రెస్ అంటాడు ఇప్పుడు ఎటు గాకుండా మధ్యలో ఊగిసలాడుతున్నాడనీ, కోర్టుకు నిర్మాణంలో రాజకీయమా, గద్వాల పట్టాణంలో ఉండాల్సిన కోర్టును రియల్టర్ల కోసం వేరే చోటికి మారుస్తారా, కోర్టు అనంతపురం రోడ్డుకు మారిస్తే వాళ్ళ భూముల రేట్లు పెరుగుతాయంట, సిద్దాంతి కుంట లో ప్రభుత్వ భూమి ఉంటే.. లేదని లిటిగేషన్, టెక్నీకల్ సాకులతో రాజకీయం చేస్తున్నారనీ,లాయర్లను మనోభావాలు గౌరవించాలి పాతగా కోర్టు ఉన్న చోటే కొత్త కోర్టు భవనం నిర్మించి ఇవ్వాలనీ,స్థానికుల ప్రజలకు కోర్టు అదుబాటులోనుండేలా చూడాలనీ,ఎక్కడో అడవుల్లో ఉంటే బాధితులు ఇబ్బందులు పడతారనీ,కాంగ్రెస్ ఈ దేశంలో నీతి మాలిన రాజకీయాలు చేస్తోందనీ, ఇప్పటికే విదేశాలకు వెలికి రాహుల గాంధీ ఈదేశాన్ని, ప్రధాని మోడీని తక్కువ చేసి మాట్లాడుతారనీ, ఇప్పుడు ఇంకాస్త దిగజారి ప్రధాని మోదీ తల్లి గురించి తప్పుడు కూతలు కూయడం సిగ్గు చేటు అని,ప్రధాని మోదీ తల్లి గురించి రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడాన్ని మహిళల అందరి తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, మహిళా మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, గద్వాల కు పోటీ చేసిన అభ్యర్థులు శివా రెడ్డి, రాజగోపాల్,మహిళ మోర్చా నాయకులు సమత, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు




సంగారెడ్డి, సెప్టెంబర్ 1 (జనం సాక్షి) : అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు అందిస్తుందని గోపులారం, గొర్రె గట్టు మాజీ ఎంపిటిసి బి పాండు పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం గొర్రెగట్టు గ్రామంలో కొత్త రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హాయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నూతన రేషన్ కార్డులు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. పోల్కంపల్లి గ్రామంలో కొత్త రేషన్ కార్డులు అందించడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరేశ్వర్, తాజామాజీ ఉప సర్పంచ్ వీరన్నపాటిల్ ,గ్రామ పెద్దలు గంగన్న ,వీరన్న ,టేకూరి వీరన్న ,కృష్ణ ,మల్లయ్య , శివరాజ్ ,నవీన్ ,మహిళలు తదితరులు ఉన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



చేర్యాల, సెప్టెంబర్ 1 (జనంసాక్షి) : భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ చేర్యాల మండల కేంద్రంలో చేర్యాల బిజెపి మండల అధ్యక్షులు వల్లకొండ సంజీవులు గౌడ్, పట్టణ అధ్యక్షులు కర్ర తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బీహార్లో జరిగిన ఒక ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ మాతృమూర్తి పై చేసిన వ్యాఖ్యాలను అభ్యంతరకరంగా ఉన్నాయని, వాటిని ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్ధి లింగం ,మన్నె సత్య వర్ధన్, కాటం సురేందర్, కుర్రారం బాల నరసయ్య, ఈది రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, కేతోజు చంద్రశేఖర్ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాలకుంట్ల మనీష్, మండల కార్యదర్శి పోలోజు రవి చారి, గుడ్ల అంజయ్య, వెలుగల వినయ్ కుమార్, ఉట్లపల్లి సురేష్, రవీందర్ రెడ్డి, మారబోయిన మహేష్, కేతోజు సాయికుమార్ చారి, చిన్నమల్ల రాజు, గుంటి రాములు, బిట్ల వెంకటేష్ ,ఖాత నాగరాజు, ఆవుల నవీన్, ఆవుల సందీప్, దేవులపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.